Regd No. H. 48 / M. 3813

103019

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను శ్రావణ బ॥ ౧ (౯-౧౧-౧౩౫౨ ఫ) సోమవారము ● సంచిక ౭౯

రష్యాలో రష్యనుల విజయములు

చర్చిలు, రూజవెల్టుగారలసమావేశము

ఆగస్టు ౧౦, ౧౧ తేదులలో నానాకేంద్రములనుండివచ్చిన యుద్ధసమాచారముల నిక్కడ సింహావలోకనము చేసెదము

సిసిలీ

సిసిలీలో పడమటఅమెరికావారి సేనలు సీజా రోకుంకుమండునసాగి రండాజో పట్టణమును సమీపించినవి. తూర్పువైపున బ్రిటిషు సేనలు ఆసిరియేల్ కు ఉత్తరముగాపోయి గార్డియాను పట్టుకొనినవి బ్రిటిషుసేనలుకూడ రండాజోను సమీపించినవి. అవి ప్రవోలాఅనుగ్రామమునుకూడ పట్టుకొనినవి. సిసిలీమధ్యరంగములోను ఉత్తరరంగములోను జర్మను సేనలును ఇటాలియనుసేనలును తీవ్రముగా ప్రతిఘటించుచున్నవి.

జర్మనులు తమసేనలను యుద్ధ సామగ్రులను సిసిలీనుండి ఇటలీలోకిచేరవేయుచున్నారు. అమెరికనులు జర్మనుసైనికశ్రేణుల వెనుక ఆగస్టు౧౦తేదిన సిసిలీఉత్తర సముద్రతీరమునందు రాత్రివేళ [illegible] ఉత్తరమున సేనలను నౌకాదళ [illegible] దింపినవి.

బ్రిటిషువారినౌకలు ఆగస్టు౯తేది రాత్రి ఇటలీలోని ఓల్బియవద్ద సముద్రములోనౌకానిర్మాణ [illegible] ప్రదేశము [illegible] వద్ద సముద్రమునకుదక్షిణమున ఇటలీలోనే కాపి [illegible] వద్ద రైల్వే [illegible] ఫిరంగుల దెబ్బలనుకొట్టినవి.

బ్రిటిషువారివిమానాలు సిసిలీలోని మెసినామీదను, ఇటలీలోని మెలాజ్జామీదను బాంబులనువేసినవి. కాస్సికావైపున సముద్రంలో ప్రయాణము చేయుచుండిన నౌకలపై బ్రిటిషు, అమెరికనువిమానములు బాంబులను వేసినవి.

సిసిలీలోయుద్ధము ప్రారంభమైనప్పటినుండి బ్రిటిషుమిత్రమండలివారిసేనలు [illegible] జర్మను, ఇటాలియను విమానాలను ధ్వంసముచేసినవి. మిత్రమండలివారి [illegible] విమానాలు నష్టములైనవి. ఇంతవరకు ౧౨౦౦౦మంది శత్రుసైనికులు బ్రిటిషు, అమెరికను సేనలకు ఖైదీలుగ పట్టుబడినారు. వారిలో ఎక్కువమంది ఇటాలియనులే ఇప్పుడిప్పుడు జర్మను సైనికులసంఖ్య హెచ్చుచున్నదట

ఇటలీ

ఇటలీలోని [illegible] ప్రదేశములయందున్న గుంటిపై బ్రిటిషువిమానాలదాడులు జరిగినసంగతి నిదివరకే తెలిపితిమి [illegible] విశేషములను చూతము

[illegible]

టర్కీ

[illegible]

ప్రాయబడినది టర్కీలో సుప్రసిద్ధ సంపాదకుడగు హుసేన్‌యాల్చిన్ గారు ఆమాటను ఖండించుచు మధ్యధరాసముద్రములో కొన్ని పరిస్థితు లుదయించగానే టర్కీ బ్రిటను పక్షమున యుద్ధములో పాల్గొనగలదని "వతన్" అను పత్రికలో నొక వ్యాసమును వ్రాసినారు.

చర్చిల్ గారు

బ్రిటిషుప్రధాని చర్చిల్ గారు విమానములో ఆగస్టు౧౦తేదిన కనడా చేరినారు వెంట ముగ్గురు బ్రిటిషుసైనికాధికారులుకూడ ఉండిరి. ఇంకను సలహాలిచ్చువారలు అనేకులున్నారు. చర్చిలుగారి భార్య కూతురుకూడ ఉన్నారు.

కనడాలో వారు బ్రిటిషు యుద్ధమంత్రివర్గప్రతినిధిగ కనడాలోని యుద్ధమంత్రివర్గముతో కలిసి ఆలోచనలను చేసిరి. తర్వాత వారు అమెరికా సంయుక్తరాజ్యమునకు పోయినారు. అక్కడ వారు రూజ్వెల్టుగారితో ఆలోచించుచున్నారట

జర్మనీలో భయము

ఇదిఇట్లుండగా జర్మనీలో పట్టణములపై బ్రిటిషుమిత్రమండలివారి విమానాలదాడులు జరుగవచ్చునని ఆనగరములనుండి సామాన్యజనులను పల్లె ప్రదేశములకు పంపించివేయుచున్నారట. ప్రధాన నగరమగు బర్లిను సగము ఖాళీచేయబడినది. అచట బర్లినుసేనలు లేని ప్రదేశమని ప్రకటించుటకై జర్మనుఅధికారులు సిద్ధపడుచున్నారని ఒకవార్త వ్యాపించినది. కొన్ని మంత్రులకార్యాలయములు బర్లినునుండి మార్చబడినవి.

ఇంకొకవిచిత్రవార్త వ్యాపించినది. జర్మనీలో జనులలోను, సైనికాధికారులలోను హిట్లరుయెడ వైముఖ్యము ఎక్కువగుచున్నట్లు, ఇప్పుడు హిట్లరును అధికారమునుండి తొలగించి, ఆయధికారమును ఒకగొప్ప సైనికాధికారి స్వీకరించు విషయమై ముఖ్యములైనఆలోచనలు బర్లినునగరములో జరుగుచున్నట్లును అమెరికాలోని న్యూయార్కు నగరములో చెప్పుకొనుచున్నారట. కాని అమెరికాప్రభుత్వపు యుద్ధసమాచార శాఖాధికారియగు యల్మర్ డేవిసు గారు వాషింగ్టనునగరములో పత్రికలవిలేఖరులతో ఆగస్టు౧౦తేదిన సంభాషణలో ఆ సమాచారము నమ్మరానిదని చెప్పిరి. గాని ఇపుడు మధ్యధరాసముద్రమునందు బ్రిటిషుమిత్రమండలివారు ప్రారంభించి జరుపుచున్న [illegible] శత్రువు రెండవవైపు [illegible]

[illegible]

బల్గేరియాలో భయము

[illegible]

రష్యా

రష్యనులు మాస్కోనగరమును చేరుటకు ద్వారమువంటిదగు ఓరెల్ ను పట్టుకొనిన తర్వాత ఇపుడు అక్కడినుండి బ్రియాన్స్కువైపు పోవుచున్నారు. ఓరెల్ కు నైఋతిదిశలో ౨౫ మైళ్ళలో [illegible] పట్టుకొని వారలు, హూడెన్కోగుండా ఓరెల్-బ్రియాన్స్కురైలుబాటమీదనుండు ఖాటిసెట్స్ నాక్రమించినారు. బ్రియాన్స్కునగరమును రక్షించుటకు కట్టించిన దుర్గములలో బయటిశ్రేణిలో చాలముఖ్యదుర్గమునగు కారచెవ్ అనునది ఓరెల్ కుపడమట [illegible] మైళ్ళదూరంలో బ్రియాన్స్కుకు [illegible] మైళ్ళదూరములో నున్నది. రష్యావారిసేనలు ఇప్పుడు దానిని సమీపించుచున్నవి. ఆగస్టు౧తేదినుండి ౧౧తేదివరకు ఈమాత్రములో రష్యనులు ౩౧ జనని సములను ఆక్రమించినారు

ఇక బైల్గొరాడును ఆక్రమించిన రష్యనులసేనలు [illegible] రైలుబాట మార్గమున ఖార్కోవ్ వైపు పోవుచున్నవి. ఈ సేనలు ఖార్కోవ్ కు [illegible] మైళ్ళదూరములోనుండు జోలొచెవ్ స్టేషనునుఆగస్టు ౯తేదినాటికి చేరినవి. ఈ స్టేషను నుమీకపోవు రైలుబాటపైనున్నది. అనగా ఖార్కోవ్ నుండు జర్మనుసేనలు పారిపోవుటకు ఉపయోగించు ఒక రైలుబాటరష్యనుల వశమైనదని అర్థము. సుమీనుండి కొనాటాప్ కును, కీవుకును పోవురైలుబాటపై నుండు టొమాషోవ్ కాను రష్యనుసేనలు సమీపించినవి. ఇట్లు ఖార్కోవ్ కుపోవు మార్గమందు రష్యనుసేనలు ఆగస్టు౯తేదినుండి ౧౧తేదివరకు [illegible] జననివాసములను ఆక్రమించినవి. ఖార్కోవ్ నుండి పొల్టావాకు పోవురైలుబాటను ధ్వంసించినవి. ఖార్కోవ్ కు ఈశాన్యమునవున్నయ్ [illegible] ప్రదేశమందు కూడ రష్యనుసేనలు ఒత్తిడిచేయుచున్నవి. ఈ [illegible] ప్రదేశములో రష్యనులకొద్దికాలముక్రింద డానెట్జునదిపడమటిగట్టున వంతెనకొనవద్దు దుర్గములను ఆక్రమించియుండిరి.

ఖార్కోవ్ కు ఆగ్నేయదిశలో ౭౦ మైళ్ళదూరమందు, చుగుయెవ్ ప్రదేశమందు ఉన్నరష్యనుసేనలు ఎగువడానెట్జు ప్రదేశమందుండు జర్మనుసేనలపైకిపోయి ఆశ్రేణులను భేదించి, చుగుయెవును ఆక్రమించెను? (౨వ పేజీ చూడుడు)

(౨వ పేజీ చూడుడు)

మీరు విన్నారా?

రామయ్య—"బొంబాయిలో చక్కెర దొరకదని మీరువిన్నారా?"

రంగయ్య—"కాని ఎందుకు—ఇండియాలో చక్కెర కర్మాగారాలు చాలాయున్నవిగదా!"

రామయ్య—"నిజమేకాని, రాకపోకలు తెగిపోయినందువలన నిగుమతి చాలాకష్టమై పోయినది."

రంగయ్య—"దీనికిబాధ్యులెవరు మరియు ఎందులకు?"

రామయ్య—"గుండాలు, వీరుఅంజడిని పుట్టించుటకు ప్రయత్నించుచున్నారు-తత్ఫలితముగా, బీదలు మరియు బీదకార్మికులు కష్టము అనుభవించవలసి యుండును"

రంగయ్య—"ఏవిధముగా?"

రామయ్య—"కర్మాగారములలో చేయబడిన వస్తువులు అమ్మబడుటకై మార్కెట్టులకు అందకుండుటచేత కర్మాగారాలు మూయబడవలసి వచ్చెను.తత్ఫలితముగా ఒకప్రక్క కార్మికులకు నిరుద్యోగమును మరియొకప్రక్క కొనువారికి హెచ్చుధరలు కలిగెను."

రంగయ్య—"కాని నీవు నిజముగా హైదరాబాదు రాష్ట్రము వెలుపల జరుగుచున్న దుష్కృత్యము అను పేర్కొనుచున్నావు: గుండాలు ఇక్కడ ఏమియు నష్టముచేయలేరు"

రామయ్య—"అందుకొరకు మనము ధర్యులమే, కాని అట్టివి వ్యాపించినపక్షమున మనము ముందే వాటికొరకు తయారైయుండుట మంచిది."

రంగయ్య—"ఒకడు తనంతటతానే ఎట్లు తయారైయుండవలెను?"

రామయ్య—"ప్రజలుగుండా రాజ్యమును అసహ్యించుకొనునట్లుచేసి"వారిపై ఉపయుక్తమైనచర్యలు తీసికొనుటకు తయారగుటకుగాను-శాంతిసభలను జరుపవలెను.

రంగయ్య—"గుండాలను ఎదురించుటకుగాను పోలీసు ఏర్పాటులేదా?"

రామయ్య—"ఉన్నది, కాని మనమే వారిని ఎదురించుటకు తయారైయుండుట చాలామంచిది—లేనియెడల మనము వారిని ఇతరస్థలములలో చేసినట్లు చేయనీయకూడదు"

రంగయ్య—"ఈ సంభాషణను నాస్నేహితులలో ప్రచారము చేయుదును"

హైదరాబాదు ప్రజాక్షేమసంఘము వారిచే ప్రకటింపబడినది

హైదరాబాదు ప్రజాక్షేమసంఘము

Office of the Hyderabad Dominions PUBLIC SECURITY COMMITTEE

గోలకొండపత్రిక
స్వభాను సం॥ర శ్రావణ బ॥ ౧ సోమవారము

మన దేశ పంటలు

దినమొకవంకాయతింటే జాపానీ వాడు మన దేశంమీదికి దిగిరాడు. అని సికింద్రాబాదులో గతసంవత్సరం ప్రచారంచేసిరి అంటే కూరగాయలు బాగా పండించండి అనిబాగానేపండించినారుకాని వాటి ధరకూడా బాగానేయెక్కింది. చప్పుపిప్పిఅయిన తెల్ల వియ్యంతినే తెలంగానా వారికి కాస్త కూరగాయలైనా కడుపులోపడితే వారునూ మనుష్యులవలెఉంటారుకదా అనుకుంటే కూరగాయలపై రెత్తకుండా అయిపోయింది. టమాటోఅనేది శాకలోకచక్రవర్తి. కాని దానిధర ౧రూపాయికిసేరు! ఇప్పుడుకాస్తతగ్గింది. అలుగడ్డధర ౧ రూపాయికిసేరు! ఒక రూపాయిన్నర సేరుగూడా ఉండెను. ఇప్పుడు పన్నెండణాలైంది కూరగాయలగతియిట్లయింది. మాంసాహారులైన వారికి కోడిగ్రుడ్లు కరువైనవి. కేకు, బిస్కట్, పేస్ట్రీ. పిప్పరుమెంటు, మున్నగువాటిలో కోడిగ్రుడ్లు కలుపుతారనుసంగతి తెలిసికూడా మేము సనాతనాచార ప్రకారం మాంసాహారమును ముట్టనివారమనే త్రైవర్ణికులలో చాలామంది వాటిని పసందుగా తింటున్నారు. వాటిధరలు పెరిగినవి. పేస్ట్రీ మున్నగునవి సన్నగిల్లినవి. గుడ్లు వాటిలోపలతక్కువైపోయినవి మాంసము ధర రెండింతలు పెరిగింది

ఇదియిట్లుండగా దేశమందు క్షామము నిండుకున్నది గతసంవత్సరము చెరువులక్కు నీరురాక పంటలు చెడిపోయెను. ఈయేడునుఖకాస్తితోవరికిలిలో దక్షాలువదలుకొనవలసినదే. అదికూడా దూరముచేసు. ఇక రానేవచ్చెను. ఇంతవరకు వర్షాలు దేశములోతక్కువ. వేసినపైరు గిటగిటమంటున్నది. కొన్ని తావుల మాడిపోయినదని గాలికెగిరిపోయినదని వింటున్నాము. "వానదేవునికి" కరుణలేదు. ఎట్లువస్తుంది. జనులువిరాటపర్వాలు చదివినారా? కోటిబిల్వార్చనలు చేసినారా, సహస్రఘట రుద్రాభిషేకాలు చేసినారా? నవగ్రహశాంతి అయిందా? ఇటీవల భోనగిరిమంథెన, మున్నగుప్రాంతములలో గొప్పయజ్ఞయాగ సప్తాహాలు అయ్యెను! మరి వాన రాకపోయెనెందుకు? మానవాతీతమైన చర్చనువదలి మన వశములోని విషయములనుగూర్చి విచారింతము

ఎక్కువ పండియ్యండి అని అంటారు పెద్దలంతా మాటలతో పంటలెక్కువ కావు. పట్నాలలో సర్కారీ అధికారులు, బిరుదాంచితులు, లీడర్లు, ప్లీడర్లు, మౌల్వీలు, పండితులు, పంతులుగా ఏర్పడి తీర్మానాలుచేస్తే ఎక్కువపంట పండజాలదు. పండించేవారు రైతులు. వారు సాధారణముగా అష్టదరిద్రులు వ్యవసాయానికి గిరాకీలేదు. సర్కారీ నౌకరీలకే గిరాకీ! మణుము బంగారము కంటె మాసంనౌకరీమేలు అంటారు పల్లెజనులు "ఉత్తమంఖేతీ"కాలంపోయింది. భూములలో సారములేదు. పశువులలో ప్రాణములేదు రైతులలోద్రవ్యంలేదు ఇక పంటలెట్లుపండుతవి. పైగా భూస్వాములైనవారు కౌళ్ళకు భూమినిత్తురు. ఇనాముదారులు కౌళ్ళకిత్తురు. ఇనాముభూములు దొరల కౌలుభూములు మంచిగాపండునని ఏమూరుదైనా అంటా రేమో విచారించండి!

దీనివలన ఎక్కువ పండించండి అనే నినాదానికి అఘాతము కలుగుతుంది

కొంతమంది పండితులు ఏయే దేశములలో ఎంతెంతపంటపండుతుంది అని విచారణలుచేసినారు అందు డాక్టర్ ఎచ్ కే. సేన్ అను బ్రిటిషిండియా యుద్యోగియొకరు వారిట్లు తెలిపినారు

౧ ఎకరాలోపంట		దేశము
వరి ౧౩౫౮[పౌనులు]		హిందూస్థానంలో
౮౬౦౧	,,	ఇటలీ
౨౭౬౮	,	జపాను
౨౩౫౬	,	ఈజిప్టు
౨౧౧౨	,,	అమెరికా

ఇటలీవంటి చిరికిదేశములో ప్రపంచములో ఎందునూలేనట్టి అధికమగుపంట పండించితే ఇంకెట్లు? ఇంకాచూడండి.

గోధుమలు	౬౫౨	హిందూస్థానంలో
,	౧౭౮౨	ఇటలీలో
,,	౧౫౦౭	జపాను
,,	౧౫౮౭	ఈజిప్టు
,	౬౩౮	అమెరికా
,,	౧౯౧౩	ఇంగ్లండు
,,	౧౮౮౦	జర్మనీ

మనంత మూడంతపంటను ఈజిప్టువారు పండించుచున్నారు చిరికి ఇటలీ రెండంతలు పండించుచున్నది. మన శత్రువు పొట్టిజపాను రెండున్నరఅంతలు ఎక్కువగా పండించుతున్నది. మన మూలశత్రువు జర్మనీ మూడంతలు పండించుతుంది. మనప్రభువులు ఇంగ్లీషువారు అందరికంటె ఎక్కువ పండించుతున్నారు ౬౫౨ పౌనుల గోధుమలు ఎకరాకు అంటే ౩౬ సేర్లు అంటే ఇంచుమించు రెండుపల్లాలు [కొలత] ఇంత అధ్వాన్నమైనపంట ప్రపంచములో ఏదేశములోనులేదు! ఇన్నిట్ల, ఒక గొప్పనే పేరువచ్చుటకు అందరికంటే పైనఅయినా ఉండవలెను లేక అందరికంటే వెనుకైనా ఉండవలెను. తక్కిన వారంతా "రెంటికిచెడిన రేవన్నలు"

ఈతక్కువ పంటకు కారణమేమి? ఎరువులేకపోవుటయే! ఇదితప్ప ఇంకేమి కారణములేదు సేద్యముకూడా బాగా సాగుటలేదు దున్నుటతక్కువ వాటికి తోడు ఎరువులేకపోవుట. అయితే మన దేశంలో పేడను నుగ్గులుగా చేయుదురని అందరునూ అంటున్నారు నిజమే. అది నిజమేనా? ఎట్లు? ఇలిపే దానికి ఇదేసమయం ఉన్నదిక దాదేశరత్నమనే బ్రహ్మాస్త్రం. ప్రయోగించండి ఈ ఊరపిచ్చుకమైన! ఏం అది బాగుండదంటారా! అగ్గికైతేఅరవైపైన ఎక్కువతీసుకోంటేశిక్ష ఫీవద్ద ఎంతధాన్యం నిలువఉందో తెలుపకుంటే మూడేండ్లు జైల్ వగైరా వగైరా! ఇట్టివన్నప్పుడు ఇకముందెవ్వరైనా పిడకలు చేస్తే మూడేండ్లు జైలుశిక్ష. అని ప్రకటించండి. దీనినిమేము వేళాకోళముగా చెప్పుటలేదు గట్టిగ అర్థవంతముగా చెప్పుచున్నాము అట్లుచేసినా ఎరువుకొంకా చాలాతక్కువపడుతుంది హిందూస్థానమునకు ఏటేట ౧౮ లక్షల టన్నుల అమ్మోనియంసల్ఫేట్ అనే యెరువుకావలెనట. కాని మన భారతదేశమంతటను ఏటేట ౧౦౦౦౦ టన్నులుమాత్రమే సిద్ధమగుచున్నది ౧౨ లక్షలకు ౧౦ వేలు! మరితక్కినదంతా బయటినుండియైనా వచ్చునాఅంటె అదిన్నిలేదట ౭౬ వేల టన్నులు మాత్రమే వచ్చెనట. ఇది యుద్ధానికి పూర్వంకత ఈ అమ్మోనియం సల్ఫేటును మనదేశంలో బాగా సిద్ధంచేయవచ్చునుకాని దాని కవసరమైన మెషీనులెక్కడ? అమెరికాలోజరిగిన తిండిధాన్యంసభలో తిండిధాన్యం అభివృద్ధికి కావలసిన మెషినులంతా మేము సప్లయిచేస్తామని అమెరికావారు అభయహస్తమిచ్చినారు మన హైదరాబాదు ప్రభుత్వమువారు వెంటనే వ్యవహారం సాగించి మెషినులను తెప్పించరాదా? దానికి తగినసమయమిదే ఈసమయములో ఈనిమిత్తముతో మెషినులు తెప్పించితే యుద్ధానంతరంకూడా దాని వల్ల చాలా లాభం పొందవచ్చును. ఏపైనా సమయంచూచి పనిచేయవలెను. ఇదేదీనికి సరియగు సమయం.

రాజాబహద్దరు గారి జన్మదినము

రాజాబహద్దరుగారు శ్రావణబహుళ పాడ్యమి సోమవారం జన్మించినారు సరిగా యీ శ్రావణబహుళపాడ్యమికూడా సోమవారమే. కావున యీ నమునాడు రెడ్డిహాస్టలువిద్యార్థులు తమపూజ్యులితామహులయొక్క జన్మదినోత్సవమును చాలాభక్తిశ్రద్ధలతో చేయుచున్నారని రెడ్డియువజనసంఘ కార్యదర్శి తెలుపుచున్నాడు- సుప్రసిద్ధ హాస్య నటకులగు ముదంబ శ్రీరామాచారిగారీ దేసందర్భములో కన్యాశుల్కములోని గిరీశం పాత్రను అభినయించుదురు.

నవాబ్ బసాలత్ జా గారు

మహా ఘ-నిజాం ప్రభువుగారిట్లు పత్రికలో ప్రాయించినారు.

"వాలాషాన్ సోదరులు తర్వాత ఆసఫ్జాహీ వంశములో ఆతని (న. బసాలతుజాబహద్దరుగారి) హోదకలదు. కాన ఆతనియెడలకుపోవువారు గొప్పను నమమునట్లుని ధరించవలెను. ప్రభుటాలలో అతనితోడగువారు మర్యాద గావద్దింపవలెను-ఆక్షేపణీయముగా నుండరాదు-ప్రాథహరాణ్ణి ఒకప్రధానామాత్యుడే ఆతనితోడింప న్యాయము"

*   *

నారాయణగూడ బాలికోన్నత పాఠశాలలో పాఠశాలాధ్యక్షులగు శ్రీరాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారి డెబ్బదినాల్గవ జన్మదినోత్సవము, స్వభాను శ్రావణబ॥౨ (౧౭-౮-౧౯౪౩) మంగళవారమునాడు ఉదయము ౧౧గంటల వేళ జరుగును. శ్రీ శ్రీ రాజాపన్నాలాల్ పిత్తీగారధ్యక్షపదవినలంకరించుటకు దయతో సంగీకరించిరి.

పాఠశాల ప్రాంతవిద్యార్థినులును తదితర మహాజనులు దయచేయప్రార్థన అని ప్రిన్సిపాలు తెలిపినారు.

*   *

గురువారము ౧౨ ఆగస్టు సాయంకాలము శ్రీమాన్ ఆరావముదయ్యంగారు సీతారాంబాగు సంస్కృత పాఠశాలను సందర్శించిరి. అందులోని సంస్కృతవిద్యార్థులున్నారు క్రియ రుకరగతులను పరీక్షించిరి. పెద్దతరగతులబాలురను పరీక్షించిరి. విద్యాభ్యాసము బాగున్నదని సంతసించిరి, తర్వాత ఉపాధ్యాయులును విద్యార్థులు దేవాలయాధికారులగు శ్రీలక్ష్మీనివాస గనేరీవాలుగారును, కార్యనిర్వాహక సభ్యులును సభలోచేరి వారికిస్వాగతమిచ్చిరి. ఒకవిద్యార్థి తానువ్రాసిన సంస్కృతాంధ్రపద్యములను చదివివినిపించెను తర్వాత ఒక ఉపాధ్యాయుడు పాఠశాలచరిత్రను సంగ్రహముగా యుపన్యసించెను. పిమ్మట గనేరీవాల్ గారు. ప్రతాపరెడ్డిగారును హిందీతెనుగుభాషలలో పాఠశాలాచరిత్రను విపులముగా తెలిపిరి. శ్రీమాన్ ఆరావముదఅయ్యంగారు ఒకగంటుకాలముసంస్కృతప్రాశస్త్యమునుగూర్చి విద్యార్థులకును పెద్దలకును మనస్సుకెక్కునట్లుగా తమపాండిత్యమునుండియు అనుభవమునుండియు తెలిసికొన్నవిషయాలనుపన్యసించిరి శ్రీ యన్. కే. రావుగారు దివాన్ బహద్దరు అయ్యంగారుగారికి పాఠశాలపక్షమున కృతజ్ఞతను తెలిపిరి- శ్రీదివాన్ బహద్దరుగారు పాఠశాలకు ౫౦యా॥ బహూకరించిరి

*   *

హైదరాబాదునగరానికి త్రాగేనీటిసప్లయికష్టమవుతుందని ప్రభుత్వం తెలుపుతుంది. వర్షాకాలములోనే ఈఅవస్థ. ఉస్మానుసాగరులో నీరు తక్కువైనందున హిమాయతుసాగరునుండి నీరు పంపుచేయుచున్నారట అందుచేత పట్టణవాసులు నీరునుకాచి వడియగట్టి త్రాగుట చాల అవసరం- రోగాలనుండి రక్షణపొందవలెనంటె పైవిధంగా చేయవలెను-

*   *   *

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

౧౫ఆగస్టు ౧౯౪౩నాడు సాయంత్రం ౫-౩౦ గంటలకు గోలకొండ పత్రికాలయమున, పరిషత్తు యొక్క మూడవ కార్యనిర్వాహకవర్గసభ శ్రీలోకనందికంకర నారాయణరావుగారిఅధ్యక్షతన సమావేశమై ఈ క్రింది తీర్మానములుగా వింపబడెను.

౧. ప్రస్తుతాధ్యక్షులు ఉద్యోగధర్మమున స్థలాంతరమున కేగుచున్నారుగాబట్టి వారిస్థానమున శ్రీసురవరం ప్రతాపరెడ్డిగారు ఎన్నుకొనబడిరి.

౨ శ్రీమతి రంగమ్మగారు తమఉపాధ్యక్షపదవికిపంపినవి సర్వసమ్మతముగాంగీకరింపబడెను. శ్రీశిరోమణిసన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారుడు పాధ్యక్షులలో నొకరుగా నెన్నుకొనబడిరి.

౩ పుస్తకరచన. ఈసంవత్సరాంతమున నాల్గు పుస్తకములు ప్రచురించుట కవకాశము లేనందున రెండేపుస్తకములు ప్రచురింప నిశ్చయింపబడినవి. ఆరెండుపుస్తకములేవియన ౧. ఆంధ్రులసాంఘిక జీవనచరిత్ర (నన్నయనుండి నేటివరకు) ౨. మనస్తత్వశాస్త్రము. ఈ రెండుపుస్తకములును- ప్రతిపుస్తకము ౨౦౦వందల పుటలకు లోపుగానుండును. పుస్తకముల స్వత్వాధ్యములు పరిషత్తువారిపై యుండును ఈమాసాంతములోగా ఈ రెండుపుస్తకములు వ్రాయుదలచినవారు పరిషత్తువారికి తెలుపవలెను. అచ్చుఅగుటకు గ్రాంటిచిన్నసైజుకు రూపాయి ఎరగొప్పన ఒసంగ బడును ఉత్తమగ్రంథము నిర్ణయించుటలో పరిషత్తువారు సర్వాధికారములు కలిగియుందురు.

౪ పాఠ్యపుస్తకములు- లోకజ్ఞానప్రశ్నప్రక్రమునకు, మీనూమసానిగారి "మనయిండియా" యొక్క తెలుగుఅనువదము (శ్రీవింకటాదీక్షితులు గారుచేసినది) పఠ్యగ్రంథముగా నిర్ణయింపబడినది. పాఠ్యప్రణాళికలోని పుస్తకములన్నియు 'ఆంధ్ర బుక్ హౌస్ సుల్తానుబజారు' హైద్రాబాదు దక్కన్ వారు తెప్పించునట్లు కోరుటకు తీర్మానించబడినది గ్రంథములు కావలసినవారెందరుమపై విలాసానికిప్రాసి తెప్పించుకొనవచ్చును.

౫ పరీక్షకేంద్రములు. ఇదివరకు ప్రకటించిన కేంద్రములేకాక, యితరచోట్ల కేంద్రములు స్థాపించవలయునన్నచో అచ్చట కనీసము ౬ గురు అభ్యర్థులుండవలెను.

౬ సభ్యులనుచేర్పించుట. ప్రతి,కార్యనిర్వాహకవర్గసభ్యుడును కనీసము పదిమందిసభ్యులను ఈమాసాంతమువరకు, విధిగా చేర్పించవలయును.

౭ పరీక్ష తేదులు. ౩వ రియు నామార్చి౧౯౪౩ (౩మురదయు రజబ్ హిజ్రి ౧౩౫౩) పరీక్ష తేదీలుగా నిర్ణయింపబడినవి.

హైద్రాబాదులోని ఆర్డినాలు. ప్రాంతపైసాలు ౩౧ సెప్టెంబరువరకు ర్యాత చెల్లవని ప్రభుత్వం ప్రకటించెగదా. కాని పల్లెలలోనివారింకాఆయాజ్ఞను ఆలేదిని గమనించినట్లుకానరాదు. అందుచేత ప్రభుత్వంవయుదలచి ౧౫ఆజూరు ౧౩౫౩ ఫాలివరకు సర్కారిఖజానాలో ౭ టిని దాఖల్ చేసి కొత్తపైసాలుపొందవలెనని మళ్ళి ఆజ్ఞాపించినారు-

*   *

దేశంలో ఆహారపుచిక్కును గురించి అసెంబ్లీచర్చ

ప్రభుత్వవిధానముపై తీవ్రవిమర్శ

ఢిల్లీలో కేంద్రశాసనసభయగు అసెంబ్లీలో ఆగస్టు ౧౬న దేశమునందలి ఆహారపుచిక్కునుగురించి ఇండియా ప్రభుత్వమువంను ఆహారశాఖపై అధికారముగలమంత్రియగు సర్ అజీజుల్ హకుగారు ఉపన్యసించిరి. విద్యాశాలలలోపిల్లలకు చెప్పుతుపన్యాసమువలెఅదియుండెను. ఆహారపదార్థముల చాలినంతలేనిరాష్ట్రీయప్రభుత్వమువారు చేసినయత్నములకు ఆటంకములు కలిగించబడినవని అజీజుల్ హక్గారు చెప్పుచు స్వేచ్ఛమార్కెటులను నిరాకరించుటల్లుచేయబడినదియు, బంగ్లా రలు బంధనములక్రిందచేయబడిరనియు, ప్రకటించబడినవనియు, సరకులనుఅమ్మువారిని వర్తకులని శిక్షింపబడిరనియు చెప్పిరి. ఇట్టి తీవ్రచర్యలు అవసరముండవచ్చునని హక్గారనిరి. ఈవిధంగా పరదినవారలు రాష్ట్రీయప్రభుత్వములకు హక్గారిని ప్రశ్నించగా, హక్గారుఆవిషయమునుగురించి విచారణలు జరుగుచున్నవనిరి.

బెంగాలులోస్థితినిగురించి సర్ అబ్దుల్ హలీం ఘజ్నవిగారు చెప్పుచు యుద్ధారంభమునందే బెంగాలుప్రభుత్వమువారుచేసిన అనేకములైన పొరపాటులవల్ల బెంగాలుకుచిక్కుల్పడెననిరి. అక్కడ జనుచేసి జాగ్రతచేయబడినధాన్యమంతయు ఇండియాప్రభుత్వమువారిచే దేశము వెలుపలికిపంపించివేయబడెననివారనిరి. పోయినయేడు ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించిన వరుసగా సెప్పుల నిచ్చుచుపోయిరి. తుదకు బెంగాలులోనుండు బియ్యమంతయు అయిపోయెనని ఘజ్నవిగారనిరి

సభలోయూరోపియనుసభ్యులుకూడ ఇండియా ప్రభుత్వము ఆహారశాఖమంత్రియొక్క విధానమును తీవ్రముగాఆక్షేపించెను.

ఈవిషయముగాచర్చజరిగి ఆగస్టు ౧౬వతేది నుండి సభను ఈచర్చనంతయు ముగించి తరువాత ఆహారశాఖ మంత్రి అధికారము శ్రీజనాబ్ హకుగారినుండి తొలగించి సర్ జ్వాలాప్రసాదు శ్రీవాస్తవగారికి అప్పగించిరి. ఆగస్టు౧౧తేదీనుండి ఈచార్జీఅమలులోకి వచ్చునట్లు నిర్ణయించిరి.

అంతా సప్తమయం ఈజగమంతా సప్తమయం

ఆలీయవార్జంగు బహద్దరు వకీలుగారు మహా ఘనత. నిజాంగారిసేవలో ఒక సుందర కవితాప్రశస్తిని సమర్పించుకొన్నారు. మహా ఘనత. నిజాంగారు ఏడవ అసఫ్జాహీ ప్రభువుగారు. ఏడవసంఖ్య (మంగళాష్టకముల్లు) చాలాపవిత్రమైనది. ఎట్లంటే ఏడు పైలోకాలు ఏడుక్రిందిలోకాలు ఏడుసముద్రాలు హజరతు యూసఫ్ గారికలలో ఏడుఆవులు, ఏడుధాన్యాలు అన్నిటిఏడుఏడే కనబడెను. ఖురానుషరీఫులోఏడవ (సూరా) సూరాచిక్కటే రెండువారులు అవతరించెను. ఏడువైకుంఠాలు, ఏడుగ్రహాలు, ఏడు దినాలు. ఏడవనెలలోపుట్టినపిండము బ్రతుకును. ఏడవనెలది చన్నుండి. పిల్లలకు ఏడవయేట కొత్తదంతాలు వచ్చు

పశు సంరక్షణ

శ్రీయుత డాక్టర్ వేంకటరామనరసయ్యగారు హైదరాబాదు రేడియోనుండి ౧౩-౫-౫౨ నాడు పైవిషయమును గూర్చి యుపన్యసించినారు. రేడియో శాఖవారు ప్రచురణార్థము తమకు యిచ్చినందులకు వారికి కృతజ్ఞులము.

గో. ప)

మనదేశమునందు వ్యవసాయమే ముఖ్యవృత్తి. జనసంఖ్యలో ౧౦౦కి౭౦ మందికి వ్యవసాయమే జీవనాధారమైయున్నది. భూమి చిన్న చిన్న క్షేత్రములలో భాగింపబడియుండుటవలన పాశ్చాత్య దేశములలోవలె యంత్రముల ద్వారా వ్యవసాయము చేయుట యీ దేశమునందు అసంభవము. ఆదాయవ్యయములు విచారించి వ్యవసాయము చేయుట మనకు లాభదాయకము కాదని యెందరో వ్యవసాయశాస్త్రజ్ఞులు పలుమారు చెప్పియున్నారు. కావున మనదేశమునందు వ్యవసాయమునకు పశువులు చాలా అవసరము. వడిగలపై, ఆరోగ్యముగానుండు పశువులు, వ్యవసాయము లాభదాయకము కావలయునన్న, మిక్కిలి అవసరము. మనపూర్వులు గోవునకింత ప్రాముఖ్యత మరియు పవిత్రత యిచ్చుటకు, వ్యవసాయమే ముఖ్యవృత్తిగా నుండుటవలననని, తోచును. మనకు సకలైశ్వర్యము కలిగించునవి పశువులే కావున, అవి సంపత్తి యని వాడబడుచున్నది. యీ సంపద చెడకుండ కాపాడుటయే 'పశుసంరక్షణ' యింకనుండి 'పశువులు ఆరోగ్యముగ యున్నప్పుడును,' వానికి వ్యాధి వచ్చినప్పుడున్ను, ఏమి చేయవలసినది చక్కగా తెలిసియుండుట అత్యవసరము. యీ విషయములు తెలియకుండుటచే, మరియు కొందఱకు తెలిసియు ఆచరణలో లేనందున్న, మన పశువులకు దినదినము హీనదశ వచ్చుచున్నది. ప్రపంచములో యున్న అన్ని పశుజాతులకన్న మన పశువులే హీనములై పనికిరానివైయున్నవి. దీనికి మన యజ్ఞానము మరియు అశ్రద్ధ ప్రబలకారణములు.

పశుసంరక్షణకై (౧) సంతానవృద్ధి. (౨) ఆహారవ్యవస్థ (౩) మరియు వ్యాధిరోగనివారణోపాయములు యీ మూడు విషయములు మనకు బాగుగా తెలిసియుండవలెను.

పశుసంతానవృద్ధి.—ఆవులను కోడెలను ఒకే మందయందు విచ్చలవిడిగాయుంచుటచే కలుగు సంతానము క్రమేణ క్షీణించిపోవును వీనికి మనము చూచుచున్న పశువులే సాక్ష్యము. బలము లేనట్టియు, పూర్తిగా పెరగనట్టియు కోడెలచే కలుగు సంతానము చెడిపోవును. మందకు ఒకటో రెండో మంచిబలము గల కోడెలను ఉంచవలయును యితర కోడెలన్నిటిని యెద్దులేని వ్యవసాయమునకు వాడుట ఉచితము యిటుల యెన్నియో పిడీలవరకు జాగ్రత్తగా పెంచబడుమంద చాలా బాగుపడును. ఒకే జాతికి చెందిన పశువులను సంస్కరించుటయే, ఉత్తమమైన పద్ధతి కావున మన ప్రాంతమునకు చెందిన వడిగల కోడెలను ఆవులను సంతానాభివృద్ధికై నియమించుట, మరియు వానికి గలుగు సంతానమునందు మరల మంచివానిని ఏరుట ముఖ్యావశ్యకము యిటుల కొన్ని తరముల పిడీలు జరిగిననేకాని మన పశువులకు మరల ఉత్తమదశ కలుగుట సంభవించదు లేనియెడల దినదినము, అవి నిర్జీవములై యెందుకును పనికిరానివై వ్యవసాయదారునకు అసూహ్యమైన నష్టము వాటిల్ల జేయును.

ఆహారవ్యవస్థ - పశువులారోగ్యముగను, బలముగలవిగను ఉండవలయునన్న స్వచ్ఛమైనగాలి, నీరు, మరియు పుష్టినిచ్చు నాహారము కావలయును. సామాన్యముగ మనదేశమునందు యీ మూడును లభించనందున, పశువులు చెడిపోవుచున్నవి.

మన పశువుల కొట్టములు మలినయుక్తములై సరియైన వెలుతురు, గాలివచ్చుటకును, చెడుగాలి బయటకు పోవుటకును సౌకర్యములు లేక చూచుటకు గూడా అసహ్యముగానుండుట, సాధారణముగ ప్రతిపల్లెయందును మనము చూచుచునేయున్నాము యిట్టి మలినమైనదొడ్లే వ్యాధిత్వరగా వ్యాప్తి చెందుటయందు తోడ్పడును. కావున పశువులదొడ్లు మిట్టగాయుండితే మరియు ప్రదేశమునందు కట్టుటమంచిది. వీటిని ప్రతిరోజు శుభ్ర పరుచవలయును.

పశువు త్రాగుటకు నీరు కూడా పరిశుభ్రముగా యుండవలయును చిన్న చిన్న కుంటలయందును మురికి గుంటలయందు నిలిచియుండు నీరు త్రాగుటచే ఆరోగ్యము చెడిపోవును. బావినీరు మిక్కిలి శ్రేష్ఠమైనది.

మన ప్రాంతములో పశువులకు తగినంత మంచి మేత, పుష్టి కలిగించు ఆహారము యిచ్చుట అరుదు వరిగడ్డి, జొన్న చొప్ప ఉలవలు నరిగడ్డి ఆకులు మొదలగునవి ... పదార్థములు ... మేతలే విరివిగా యివ్వవలయును. అది లభించని సమయమునందు ... పచ్చిగా యుండునట్లు చేయు విధానము ... దీనిని యింగ్లీషులో (ensilage) అందురు ... పాడిపశువులకు, యితర పశువులకు ... పదార్థములు ... తగినన్ని, ... యివ్వవలయును.

పశువ్యాధులు - ప్రతిసంవత్సరము మనదేశమునందు అంటువ్యాధులచే లెక్కకు మించి పశువులు చనిపోవుచున్నవి అందుచేత కలుగుచున్న నష్టము అధికము ఈ నష్టమునకు కారణము, మన అజ్ఞానము, మరియు అశ్రద్ధయేయని నిస్సంశయము సాధారణముగ గ్రామములో పశువులకు అంటువ్యాధి మొదలయినతోడనే వీరో దేవతో ఆగ్రహించినందున వ్యాధి మొదలయినదనియు, ఆదేవిని కొలచిననే తగ్గిపోవునని ... చదువుకొన్న వారుగూడా నమ్ముచున్నారు. వారమో, రెండువారములో వ్యాధి వ్యాపించి, తగ్గుముఖమున యుండునప్పుడు, అనేకవిధముల ... మొదలగునవి చేసి, వ్యాధి, పూజవలననే ఆగిపోయినదని తలచుచున్నారు. నిరర్థకముగా యెంతో డబ్బుగూడా వ్యయపరుపబడుచున్నది యిట్టి వ్యాధులలో ముఖ్యమైనవి పెద్దరోగము, గొంతువాపు, జబ్బవాపు ప్రతివ్యాధికిని ఒక ప్రత్యేక సూక్ష్మ జీవికారణము. రోగము వచ్చిన పశువులలో మరణసంఖ్య ౧౦౦కి ౬౦ నుండి ౭౦ వరకు ఉండును, వీటికి చికిత్స చేసినను లాభము చాలా తక్కువ. ప్రతిసంవత్సరము వ్యాధి వచ్చుటకు పూర్వమే పశువులకన్నిటికిని టీకాలు తీయించిన, వ్యాధి పొడసూపదు.

పెద్దరోగము — దీనినే కొన్ని ప్రాంతములందు, సాముప్రలి అనియు, తల్లిపోశినదనియు అందురు ఈ వ్యాధిలో పశువుల నోటియందు, కండ్లయందు, ప్రేగులయందును చిన్న చిన్న కురుపులు లేచును. మొదలు, జ్వరము వచ్చుటకన్ను లెఱ్ఱ పడుట, నోటినుండి నీరు కారుట, మొదలగు అవలక్షణములతో మలబద్ధము కూడా కలుగును ౨,౩ రోజులలో జ్వరము తగ్గి, పేడ పలుచనై రక్తముతో కూడుకొని కడుపు రక్తవిరేచనములయి ౧౦ రోజులలో ఈ వ్యాధిగ్రస్తమైన పశువులు మరణించును

గొంతువాపు — ఈ వ్యాధియందు పశువుల కుజ్జ్వరము, ముఖ్యముగా గొంతుక్రింద వాపు వచ్చును గాలిపీల్చుట విడుచుట కష్టముగానుండి శ్వాస శబ్దముతో కూడుకొనియుండును. కావుననే కొన్ని ప్రాంతములందీ వ్యాధికి గురుకురోగమని కూడా నామాంతరము కలదు. ఈ వ్యాధివలన ౨ నుంచి ౪ రోజులలో పశువు మరణించును.

జబ్బవాపు. — సామాన్యముగ యీ వ్యాధి ౪ సంవత్సరములకు లోపుగా యుండుపశువులకే వచ్చును. వెనుక కాలునందో లేక, ముందరి కాలునందో వాపుజూపి పశువులు కుంటుట నారంభించును. మేత యందాసక్తి తగ్గిపోయి ౪,౫ రోజులలో పశువులు మరణించును.

పైనుదహరించిన వ్యాధులు గాక గాలిరోగము దొమ్మరోగము, జలగరోగము అనునవి గూడా పశువులకు వచ్చుచుండును

యీ వ్యాధులలో ఏదయినను మొదలయి పశువులు చనిపోవుచున్న, ఎడల సమీపమునందుండు పోలీసు స్టేషనుకు తెలిపినచో వారు పశువు డాక్టరుగారికి విషయము తెలుపుదురు వారు వచ్చి పశువులకు టీకాలు తీయుట చికిత్స చేయుట, సలహానిచ్చుట మొదలగునవి చేయుదురు. వారు వచ్చునంతవరకు చనిపోయిన పశువులను, చర్మము తీయకయే పాతిపెట్టుట మంచిది. అనుమానాస్పదముగనుండు వాటిని తప్పతక్కిన ఆరోగ్యముగానుండు పశువులనన్నిటిని దూరముగానుండు, ప్రత్యేక స్థలమునకు గొనిపోవుటచే వ్యాధి యెక్కువగా వ్యాపింపజాలదు.

మన ప్రాంతపు పశువులుడున్న తదశకు రావలయునన్న, పైజెప్పబడిన విషయములను చక్కగా సాటించుట చాలా అవసరము —

అమీనుగారి వర్య

బాగాదు తాలూకాలో రాచనూరు గ్రామములో పోలీసు పటేలుగు మాస్టాను బాగాదు పోలీసు అమీన్ ఇబ్రహీంపటం చావడి దొరాలో వచ్చి చొప్పబుడ్లు కోడి గ్రుడ్లు తమకు సప్లయి చేయలేదను కోపముతో కొట్టెను. పటేలు గుమస్తా మంచం పట్టెను తర్వాత పోలీసు డైరెక్టర్ జనరల్ గారికి తనకు కలిగిన గ్రహచారమంతా నివేదించుకొన్నాడు.

పూర్వ నిజాంగారి కాలములో

పూర్వనిజాంగారగు ఘ.వ. మహిబూబలీపాదుషా గారి కాలములోని కొన్నివిశేషాలను అగస్టు మాడరన్ రెవ్యూలో ఇట్లుప్రకటించినారు.

"ఘ.వ. మహిబూబుపాషాగారి కాలములో చాలామంది ఇంగ్లీషువారు హైద్రాబాదులో ఉద్యోగంచేస్తూవుండేరి. నిజాంగారి మోటర్లకు పెద్ద డాక్టరుగా ఆర్ యూరోపియను నిజాముకు మోటారుసవారీఅంటే చాలాయిష్టం. కాని చండవేగంగా నడిపించవలెను. అందుకు గాను అర్ధరాత్రులలో మోటారుసవారీ వెళ్ళేవారు.

"ఒకఇంగ్లీషుఉద్యోగి నక్షత్రాలకు పెద్ద నక్షత్రాలకు దూరదృష్టియంత్రం తెప్పించెను. దానిసంగతికాని నక్షత్రశాస్త్రంకాని ఆయుద్యోగికి వచ్చిన ట్లుకానరాదు. అతని తెలివితేటలను ఎవ్వరు విచారించినారు? అతనికి అందమైనబంగ్లా. పుష్కలమైన జీవితం. ఏమయ్యా టెలెస్కోపువచ్చి బహుకాలమయ్యెను. ఆహార్సలువిచ్చేవారుకూడా లేరు అని అల్లరికాగా పార్సులనువిడదీసిరి. యంత్రాన్ని అమర్చిరి. ఫలానానాడు సగంరాత్రికి నక్షత్రాలు యంత్రాలలో చూడవలచినవారంతా రండి అని అధికారిప్రకటించెను. ఆదినం అందరున్నూ బేగంపేటకు గుంపులుగా పోయిరి. తెల్లవారవచ్చినా అడిగేదిక్కులేదు. అధికారిలేడు. అతనిబంగ్లాకు మండిపోయి కూతలు పెట్టిరి. అధికారి గుర్రుమంటూ బంగ్లాపైనుండి ఏమిటి అనిరి. గెట్ ఔట్ అని కూతవేసి పడకలోపడి గుర్రుపెట్టినాడు.

ఆంధ్రభవననిర్మాణవిధివసూళ్లు

ఆంధ్రమహాసభలో (౧౯తేది౧౩౫౨)తీర్మానింపబడినతర్వాత వసూలైనసొకము వందనములతో స్వీకరించబడెను.

శ్రీమిర్యాలనారాయణగుప్త రూ౧౧ గుప్తదానము (బా. నరసింహాగారిద్వారా)రూ౧౦ యాదుకూలారు నారాయణగారు రూ౧౦ నాశేషయ్యగారు రూ౧౦ శెట్టిఅనంతరామయ్య గుప్తగారు రూ౧౦(కల్వాల) చన్నంరాజు రామచంద్రరాజుగారు బహిరాపురం దాం రెడ్డిగారు ఆయువయిమరూపాయలు, చన్న కేశవులు గారు రూ౩ ఆంధ్రగ్రంథాలయము, పందిరి బాలయ్య గారు పాటీమారుమరెడ్డిగారు రంకు రెండురూపాయలు మాదర్లేబుక్కుడిపో, హరిజనసేవాసంఘము, ఖమ్మంమెట్టు, అంజయ్యగుప్తగారు, చెవ్వూరి నరసయ్యగారు, ఒక్కొక్కరూపాయి చిరునామలు తెలియని ౬ ౭-౦ తీసుకునవారి చిరునామాలు దొరకలేదు. తెలిసినవారు తెల్పుడు (ప్రాప్తి) మొ తము రూ...(పోలీలు) మా. హనుమంతరావు, కోశాధిపతి ఆంధ్రమహాసభ, సుల్తాను బజారు.

* *

తమ్మముండ్లకు గిరాకి

పిన్నులుత్రియమైనవి. అందుచేతనున్ను ముండ్లనుపిన్నులుగావాడుటకై బ్రిటిషిండియా ప్రభుత్వమువారు మొదలు పెట్టినారు పాతఅగ్గిపెట్టెలలో ౨౧౦వనుండి ౫౦౦ముండ్లవరకు చేర్చిపెట్టించుకొనుచున్నారు. ౧౦౦౦ముండ్లకుగాను ఖర, ౨ లక్షల ముండ్లకు ఆర్డరుకూడాయిచ్చినారు

ఆం. మ. సభ ప్రచారము

ని-రా-ఆంధ్రమహాసభకు ప్రచారకులుకావలెను. కావలెనువారికి క్రమశిక్షణముకావలెను. ౧౫వ తేదినుండి ౧౫ఆబాన్ ౧౩౫౨ ఫ. వరకు వారికి ట్రైనింగుఇయ్యబడును. పనిచేసేవారు, చేయదలచినవారు, గౌరవార్థముపనిచేయువారు. ప్రచారకపద్ధతినేర్చుకొనదలచినవారు ౫ం మెహబూలోపల ఆంధ్రమహాసభ కార్యాలయానికి తెలుపవలెను, అని స్థాయిసంఘకార్యదర్శిగారు తెలుపుచున్నారు.

హైద్రాబాదులో తహసీల్దారు పదవులకు పొందుటకుగాను ౫౧౫ మంది అభ్యర్థులు వచ్చిరి రెవిన్యూఅధికారులగు లిలీగారున్ను ఒపీరహ్మానుగారును అభ్యర్థులను పరీక్షచేసిరి. మొదటిపరీక్షలో, ౧౫౫ మందిని ఏరుకొనిరి- మరొకసారి పరీక్షచేసి దానినుండి ౧౦౦మందిని ఏరుకొనిరి. మరొకసారు పరీక్షించి తమకు కావలసినంత మందిని ఏరుకొనుచున్నారు

* *

అనంతగిరి క్షయచికిత్సాలయ శంకుస్థాపనోత్సవసందర్భములో ఘ.వ. బీరారు యువరాజుగారికి సమర్పించిన సన్మానపత్రములో ౧కిక్ స్ఫాలయము పగూర్చి యీ ౩ విషయాలు వ్రాసినారు.

"ఈఆలయము కట్టవలెనని అనేక సంవత్సరాలనుండి ఆలోచించినాము- డాక్టరు వారు కాలములో దీనికిప్లాను వేసిరి- అప్లానుననే వృద్ధిచేసి ఆసుపత్రిలోగులు అందుచుటకై బంగ్లాను కట్టుదము. బంగ్లాకు అందలిచికిత్సాసన్నపులకు ౧౨లక్ష వ్యయమైనది- ఇప్పుడు ౧౫౦రూ.ఒకేమాత్రమే సరిపోవునప్రకారము ౧౦రోగులకు సరిపెట్టి కట్టుచున్నాము- ఘ.వ. ఓరాజుమునరావుగారు మై సన్మానపత్రానికి ప్రత్యుత్తరమిచ్చినతర్వాత చికిత్సాలయ శంకుస్థాపనము నుచేసిరి.

* *

శ్రీవాలాషాన్ సోదరులకు మాలాలంకారము

మ-ఘ-వ నిజాంగారు ఈక్రిందివిధముగా ౫౫ మెహరునాటి సుబేదక్కన్‌లో ఆజ్ఞాపించి యున్నారు.

"ఇకముందుసర్కారీలేక అసర్కారీసభలలో అవసరమైనట్లయితే పూలహారాలనువారి (అనగా శ్రీవాలాషాన్ సోదరులు అనగా శ్రీయువరాజుగారు వారిసోదరులు) ముందటివాటిని సమర్పించుకోవలెను. వాటినివారు తమచేతులతో తాకుదురు. పిమ్మట ఆహారాలను వారిబంగ్లాకుముట్టచెప్పగలరు. ఎందుకంటే ఆసఫుజాహీవంశముయొక్క ఆచారానుసారమువారికి ఎవ్వరున్నూ వారిచేతులతో పూలహారాలను వేయజాలరు. వారిగొప్ప "సాహెబ్"అట్టిది. కాని వంశములోని పూజ్యులు మాత్రమే పుష్పహారాలను వేయగలరు. ఒకవేళ ఏదైనాసర్కారీసభలైతే అప్పుడు వంశపూజ్యుడు అందులేనట్లయితే కేవలము కౌన్సిల్ ప్రెసిడెంటు వారికి చేతితోపూలమతోడించ వచ్చును. ఎందుకంటే అతనిసాహెబ్ దీవాన్‌తో సమానం అనగా ప్రైమ్‌మినిస్టర్. ఈవిధముగా ఇకముందు వర్తించుగాక"

జాగీర్దారుల రాజభక్తి- ఫర్మాను

౩౦అగస్టునాడు మ.ఘ.వ.-నిజాంగారు ఈక్రింది విధముగు ఫర్మానును ప్రకటింపజేసినారు.

జాగీర్దారుసంఘతీర్మానాన్ని శ్రద్ధగా పరికించినారు. దానితోపంపిన బాబెహుకూమతు మంత్రి జాబున్ను చూచినాను. అనువంశికముగా వచ్చిన రాజభక్తి జాగీర్దారులలోనుండుట నాకు మహదానందము. కొంతకాలముక్రిందట వారిభక్తినిగూర్చి స్థానికపత్రికలలో చర్చించిరి-అందుపై జాగీర్దారు సంఘమువారు తామూ అభిప్రాయాన్ని వ్యక్తపరిచినారు-దానిని మేము మెచ్చుకొన్నాము. అంతా విశదమైనది. ఫర్మాలో ఏమిన్నీ లేదు-అందరికీతెలిసేలాగు జరీదాలో ఇదిముద్రితమగుగాక-

జాగీర్దారుసంఘమువారు ఇట్లు తీర్మానించినారు ౨-అమర్దాదునాటి మమ్లుకతుపత్రికలో జాగీర్దారు వర్గాన్నిగూర్చి విమర్శచేసిరి దానిపై వారిట్లుతీర్మానించిరి- ఏజాగీర్దారుకాని తన అనువంశికరాజభక్తినుండి కించిత్తుకూడా ప్రక్కకుకదలినచో జాగీర్దారుసంఘమువారు దానినిపూర్తిగా గర్హింపగలరు- జాగీర్దారులు ఆసఫియావంశానికి సంపూర్ణ ప్రభుభక్తిపరాయణులు శ్రీ ప్రభువుగారి దయవల్లనే జాగీర్లు వంశపారంపరేణ చెల్లివచ్చుచున్నవి. వారికి ప్రభువుగారే ఆధారభూతులు. ఆసఫుజాహీ దేవిడీ కడపపై శిరముంచుటకు జాగీర్దారులు గర్వించుచున్నారు.

ఈతీర్మానాన్ని బాబెహుకూమతు వారు చూచి మ-ఘ-వ-నిజాంగారి మహారాజాద్వారా సమర్పించుకొన్నారు-

---

ఆగస్టు మాసపు కిరకచర్యలు

(అసో ప్రె + యు. ప్రె)

ఆగస్టురాతేదివరకు, ౯ తేదీఅపరాహ్ణమువరకు ౧౫౦ గురు మొత్తముదరమంది భారతదేశరక్షణ నియమాలక్రింద నాగపూరులో అరెస్టుచేయబడిరి.

ఆ నగరంలో ౯ తేదీన దుకాణాలు మూయబడినవి.

సూరతుపట్టణములో ౯ తేదీనహర్తాలుజరిగెను, ౯ తేదీరాత్రి సూరతు రైలుస్టేషనులో సాయంత్రం ఒక నాటుబాంబు ప్రేలెను.

ఆ స్టు తేదీన కరాచీనగరములో సదర్ ప్రదేశములో యంప్రెసుమార్కెటుసమీపమందు ఒక నాటుబాంబు అని చెప్పబడుచున్నట్టిది ప్రేలెను గాయపడినఒకయనుగురు ఆస్పత్రిలో చేర్పబడిరి.

ఆగస్టు౧౦తేదీన పూనారైల్వేస్టేషనులో ఇద్దరు ప్రయాణీకులు టిక్కెట్టులనుకొనుచుండగా భారతదేశరక్షణ నియమములననుసరించి అరెస్టు చేయబడిరి.

బొంబాయిలో ఆగస్టు౧౨తేదీన భారతదేశరక్షణనియమములననుసరించి ౧౧౧మందిఅరెస్టుచేయబడిరి. వారలయింకను సోదాచేయగాతప్పులయినదేదిగాని కనిపించలేదనుచున్నారు.

———

చైనాలో పరిశ్రమల అభివృద్ధి

(మ-షు-వ. నిజాం ప్రభుత్వ ప్రకటనశాఖనుండి)

చైనాలో జపానీయులు ఆక్రమణచేసి ఆరేండ్లు దాటినను చైనీయుల ప్రతిఘటన తీవ్రముగాసాగుచున్నది. విశేషమేమనగా పునర్నిర్మాణముకూడ జరుగుచున్నది. పరిశ్రమలుచాలా అభివృద్ధిచెందినవి. ఎన్నిచిక్కులున్నను చైనీయప్రభుత్వము ౧౯౪౨లో అనుకొనినలెక్కలలో సూరింట ౧౦౦మొదలు ౧౨౦వరకుఉత్పత్తినిపూర్తి చేసినవి. గాసొలీను, రేడియో సమాచారములను స్వీకరించుయంత్రములు పంపించుయంత్రములు మొదటఅనుకొనినంతకంటె ఎక్కువగానే తయారుచేయబడినవి. ఆల్కహాలు, సర్ధైనసోడాలఉత్పత్తి మొదట అనుకొనినంతలెక్కలలోపూర్తి అయినది. కాస్టిక్ సోడా, బొగ్గు, తుత్తినాగము, యాశిదము, తగరముఅను కొన్నింటిదానిలో నూరింటికింపాళ్ళకంటె ఎక్కువగా ఉత్పత్తియైనవి. దాదాపు ౬౦ కోట్లమందికి ఆహారము ఈసారి ఎక్కువగా ఉత్పత్తియైనది. ఇది ఒకసంవత్సరము ౧౬ కోట్లమందికి సరిపోవు ఆహారమగును.

———

చందా వివరాలు
సంవత్సరము చందా 6 రూపాయలు
6 నెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా రు. 8 ల్దారు
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No29 | Published on every Monday and Thursday Hyderabad Dn | 16 -8- 1943

జరుగరాని ఘటనలు జరిగినవి
చిమూరు ఘటనలను గురించి అనీ గారి అభిప్రాయము

అభయుడు అనీగారు జులై అఖరువారము, ఆగస్టు మొదటివారములయందు చిమూరు పోయి నారు. అక్కడవారలో రాష్ట్ర మహిళ సంఘము యొక్క ప్రధానాధ్యక్షురాలు గోవిందరావు శ్రీమతి ... గారు అనీగారిని దానికొరకు ... కొనిపోయి అక్కడ ... చూపిరి. వారి ... అనీగారిని ... కొని పోయి చూపెను. అందుచేతనుండి ... అపహరింపబడియుండెను.

... గారి సతియు, ... గారి సతియు తమ ... ఘటనలను చెప్పుచుండగా అనీగారు "జరుగరాని ఘటనలు జరిగినవి. పరమేశ్వరుని యందు విశ్వాసముంచుడు ఆ దేవుడు న్యాయముకలిగించక పోడు" అని చెప్పెను.

కాశ్మీర ముసల్మానుల మహాసభ

రాజకీయములపై ప్రభుత్వనిషేధాజ్ఞ

కాశ్మీరసంస్థానమునందు జరుగబోవు కాశ్మీర ముసల్మానుల మహాసభలో ఆసంస్థానములోని వారలు కానివారలెవరుగాని పాల్గొనరాదనియు ఉపన్యాసములీయరాదనియు, కాశ్మీర ప్రభుత్వమువారు నిర్బంధములను ఏర్పాటుచేసినారు. ... లను సభామంటపములో కూర్చుండనైన కూర్చుండనీయరాదని ఆజ్ఞ చేయబడినది. రాజకీయపరిస్థితిని గురించిగాని, లేక మరియే రాజకీయసంస్థను గురించి గాని చర్చలను సభలో చేయరాదనికూడ ఆజ్ఞ చేయబడినది.

ఈమహాసభకు జిన్నాగారు పోదలచిరి. ... బహదర్ ఖాన్ గారు ఇందులో పాల్గొనుటకై హైదరాబాదునుండి బయలుదేరియుండిరి

వేరుసెనగ బయటకి పంపవచ్చును

హైదరాబాదు ప్రభుత్వంవారిట్లు ప్రకటించు చున్నారు—

వేరుసెనగ రాష్ట్రంలోని మెర్సనలకు కావలసి వచ్చునని ఎగుమతిచేసి బయటకిపంపకూడదని ఇదివరలో ప్రభుత్వం ఆజ్ఞాపించియుండెను. ఇప్పుడుకొంతకాలములో రానున్నదికాన ఎగుమతిపై నిరోధము ఉంచదలచలేదు. కావున ఇప్పటినుండి రైతులు వ్యాపారులు తాలూకాదార్ల సెలవును ఇదివరలో వలెకాకుండ వేరుసెనగను రాష్ట్రంబయటికి ఎగుమతి చేయవచ్చును.

యుద్ధవార్తలు

(1వ పేజి తరువాయి)

ఈ విధముగా రష్యనులు బ్రియాన్స్కు—మీదికి కారచెవ్—యొక్క ఉత్తరమునందియు వాయవ్యమునందియు, క్రోమీయొక్క పడమటినుండియు మూడు పాయలుగా పోవుచున్నారు. ఖార్కొవ్ మీదికి ఆగ్నేయమునుండియు, ఉత్తరమునుండియు రెండు శాఖలుగా పోవుచున్నారు.

ఈపోరాటములలో జర్మనులు గొప్పగొప్ప నష్టములను సేనలలోను, యుద్ధసామగ్రులలోను అనుభవించుచు వెనుకకు పారిపోవుటయే జరుగు చున్నది.

పసిఫిక్ ప్రదేశము

ఈ ప్రదేశములో అమెరికనుసేనలు ముందుగా నడుస్తున్నవి. దీనికై పోరాటములో 1500 మంది జపానీయసైనికులు హతులైనారట. నైఋతి పసిఫిక్ సముద్రములో జపానీయస్థావరముపై అమెరికనుమిత్రమండలివారి నూతనసేనలను నౌకాదళములను పెద్దదగు క్రొత్తగండయాత్రను చేయనున్న, ముండాఅమెరికనుల వశమైనందువల్ల మధ్యపాలవక్ష ప్రదేశములో వైలా, గిజో, బూయిన్ ఫయజి, పార్టులాండు ప్రదేశములలో జపానీయుకీన లకుచిక్కాగలవు. అవిమండాకు వాయవ్యముదగ్గరం మైళ్ళ దూరములోనున్నవి. అమెరికను సేనలిపుడుముండానుంచి ఉత్తరముగా పోవుచున్నవి. న్యూజార్జియాలో వైరోకోసార్చరువద్ద జపానీయులమీదికి అమెరికనుసేనలు యాత్ర చేయుచున్నవి

బెంగాలు క్షుద్బాధితుల సహాయానికై విజ్ఞప్తి

బెంగాలు క్షుద్బాధితుల రక్షణ సమితియొక్క ఉపాధ్యక్షులగు డాక్టర్ శ్యామప్రసాదు ముఖర్జీగారు బెంగాలు క్షుద్బాధితుల రక్షణకై బొంబాయి ప్రజల దానధర్మమును అర్థించుచు ఆగస్టు 6 తేదీన ఇట్లు తెలిపినారు:—

"నేడు బెంగాలులో స్థితినిరాశగానున్నది. పత్రికలలో అప్పుడప్పుడు ప్రకటింపబడుచున్నంతకంటె చాలఘోరముగానున్నది. క్షుద్బాధవల్లచావులు ఆత్మహత్యలు, శిశువిక్రయములు ఇంక నూతనరపరవస్థలు జరుగుచున్నట్లు బెంగాలులో అనేక ప్రదేశములనుండి సమాచారములు చేయుచున్నవి.

ప్రజలకు నిష్పదరిద్రము లేకుండునట్లుగా ఎరిపాలనసాగించుట ఏనాగరిక ప్రభుత్వముయొక్కగాని ముఖ్యబద్ధిగనన్న, ... ఈ సమస్యను పరిష్కరించజాలినది కానున్నను, మనయిప్పుడుసోదరులకైకూర్చుండి ఇతరులను వారలబాధలను కొంత తీర్పవలసినదని ఆశింగజాలము"

మిరాజ్ సంస్థానంలో కాంగ్రెసు పతాక నిషేధం

సీనియర్ మిరాజసంస్థాన ప్రభువు భారతదేశ రక్షణ నియమాలలో ... ననుసరించి ఆసంస్థానమందు బహిరంగముగ కాంగ్రెసు పతాకమును ప్రదర్శించరాదని ఆజ్ఞ చేసినారు.

దేశాంతరములందును భారతరంగములందును గలసైనికులకు క్రిస్మస్, సంవత్సరాది బహుమానముల పెట్టెకై విజ్ఞప్తి

క్రిస్మస్ పండుగయు, సంవత్సరాదియు సమీపించుచున్నవి. ఆవిమిత్రుల పరస్పర జ్ఞాపకార్థము బహుమతులిచ్చుకొను తరుణములు. ఇట్టిసమయమున తమ ఇండ్లకును, కుటుంబములకును దూరముగా మన భద్రతకై తమ సర్వస్వమును ధారపోసి ప్రాణముల నొడ్డిపోరాడుచున్న సైనికులవైపునకు మనభావములు మరలుచున్నవి. వీరు ఆంక్షదౌర్జన్య రహితమగు ప్రపంచమున మానవులు సుఖముగా నుండుటకై పోరాడుచున్నారు.

మధ్య ప్రాచ్యరంగములందును, ఇరాఖ్, ఇరాన్ దేశములందును, ఇండియాయందును పనిచేయుచున్న ప్రతిసైనికునకును ఒక్కొక్క 'క్రిస్మస్ అండు న్యూ ఇయర్ బహుమతి' ని పంపు ఉద్దేశముతో ఒక అఖిలభారత ప్రణాళిక తయారైనది. సైనికులకొఱకు మంచిబహుమతులును, తినుబండములునుగల ప్రత్యేక పేటికలు తయారు చేయబడును.

పదేసి రూపాయల మొత్తముగాని, దానికిగున్యామైన మొత్తముగాని ఈ క్రిస్మస్ బహుమతులనిధికై విరాళముగా ఇవ్వవలసినదని నేను విజ్ఞప్తి చేయుచున్నాను. నాఈవిజ్ఞప్తి పఠ్యుర హృదయములను చలింపజేయునని నేనాశించుచును.

1వ సెప్టెంబరు 1943 లోపుగా పెట్టెలు హైదరాబాదు విడిచిపెట్టిపోవలెను.

దుర్రెస్ హావర్
బిరారు యువరాణిగారు

చందాలిచ్చువారికి సూచనలు.

ఈ ఏకుటిరిగి స్నేహితులకు బంధువులకు బహుమానములను క్రిస్మస్ కార్డులను పంపించవద్దని ... ప్రజలకు కోరుచున్నారు. సైనికులరక్షణకై ఏర్పడిన క్రిస్మస్, క్రొత్త సంవత్సర బహుమానధికై ఈ సొమ్మును ఉపయోగించవలసినదిగా కోరుచున్నది.

చందాలు ఈక్రింది చిరునామాకుపంపి రసీదుపొందవలెను:—

ఆనరరీ ట్రెజరర్,
"నిజాం క్రిస్మస్ అండు న్యూఇయర్ గిఫ్ట్సు ఫండు,"
ఫైనాన్సు ఆఫీసు సైటచన్న కేంద్రారరీ ఆఫీసు,
సైఫాబాదురోడ్డు, హైదరాబాదు దక్కన్.

ప్రతి పదిరూపాయల చందాకును చందాయిచ్చిన వ్యక్తిసంతకమును, చిరునామాయునుగల ఒక కాగితపు ముక్కను పంపించవలెను. ... కమిటీవారు ప్రతిపెట్టెయందును ఉంచుటకు ఏర్పడిన ఒక కార్డుపై అతికింతురు. దీనిపై వివిధభాషలలో సైనికులకొఱకు చందాయిచ్చువారి శుభాశయములును, శుభాశీస్సులును నుండును. ఎట్టికాగితమైనను పరవాలేదు. కావలసినవారికి ప్రత్యేకముగ ... బ్యాంకులయందును, ... సినిమాలు మొదలైన ప్రదేశములలోను లభించును.

పదిరూపాయలకంటె తక్కువచందా ఇవ్వగోరువారు తమస్నేహితులతో కలిసి పదిరూపాయలు పూర్తిచేసుకోవలెను.

ఆఫీసులు, క్లబ్బులు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు మున్నగుసంస్థలకు ... చందా ... పంపుదిరను కాలము, శ్రమతగ్గునని సూచింపబడుచున్నది. (ప్రతి రు. 10ల చందాతో సంతకము, చిరునామా చేసి పంపవలయును.)

బహుమతిపెట్టెలోగల వస్తువులు హైదరాబాదు మహిళల ఒక ప్రత్యేకకమిటీచే ప్యాకింగు చేయబడి పంపబడును (ఏవస్తువులు పంపుచున్నవో పత్రికలలో ప్రకటింపబడును.)

30,000 మంది సైనికులకు గాను బహుమతులపెట్లు పంపవలెనని ఆశింపబడుచున్నది.

ఓ. జి. సెక్రటరీ

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.